క్లుప్తంగా

ఉచిత గ్యాస్ కనెక్షన్లను సద్వినియోగం చేసుకోవాలి



దుగ్గుదుర్రులో ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ల గురించి వివరిస్తున్న శంకరనారాయణ

కాజులూరు: ప్రధానమంత్రి ఉజ్వల్ యోజన పథకం ద్వారా ప్రభుత్వం అందిస్తున్న ఉచిత వంట గ్యాస్ కనెక్షన్లను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కోనసీమ పార్లమెంట్ జిల్లా బీజేపీ ప్రధాన కార్యదర్శి దూడల శంకరనారాయణ అన్నారు. శనివారం శంకరనారాయణ మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి కరపత్రాలు పంచుతూ ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ల గురించి ప్రజలకు వివరించారు. దుగ్గుదుర్రులో ఆయన మాట్లాడుతూ కట్టెల పొయ్యితో మహిళలు పడుతున్న ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని ప్రధాని మోదీ ఉజ్వల్ యోజన పథకం ద్వారా రెండో విడత ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ల పంపిణీకి శ్రీకారం చుట్టారన్నారు. రేషన్‌కార్డు కలిగి ఉండి 18 సంవత్సరాలు వయస్సు నిండిన ప్రతి వివాహిత పేద మహిళ ఉచిత వంట గ్యాస్ కనెక్షన్ పొందేందుకు అర్హులన్నారు.

మున్సిపల్ డీఈకి సత్కారం



డీఈ దుర్గాప్రసాద్ దంపతులను సత్కరిస్తున్న ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు

రామచంద్రపురం: మున్సిపల్ ఏఈగా పనిచేస్తున్న డి.దుర్గాప్రసాద్ ఇటీవల డీఈగా పదోన్నతి పొందారు. ఈమేరకు బీసీ ఎంప్లాయిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణంలోని ఘనంగా సత్కరించారు. ముఖ్యఅతిథిగా బీసీ ఎంప్లాయిస్ యూనియన్ ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షుడు గుత్తుల వీరబ్రహ్మం, రిటైర్డ్ మెజిస్ట్రేట్ దొమ్మేటి సుధాకర్ రావు, ఏజీపీ పిల్లి మురళీమోహన్ తదితరులు హాజరయ్యారు. మున్సిపాలిటీలో పదోన్నతి పొందిన డీఈ దుర్గాప్రసాద్ సేవలను కొనియాడారు. యూనియన్ నాయకులు దాసరి శ్రీనివాసరావు, కాలా త్రినాథ్, మండపేట బీసీ ఎంప్లాయిస్ యూనియన్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బాలికా విద్యతోనే సమాజ పురోగతి

కాజులూరు: బాలికా విద్యతోనే సమాజం పురోగతి సాధిస్తోందని తాళ్లరేవు బీమాబాయి మహిళా మండలి ఏరియా కోఆర్డినేటర్ దొమ్మేటి అర్జునరావు అన్నారు. అంతర్జాతీయ బాలికా దినోత్సవ కార్యక్రమాల్లో భాగంగా శనివారం జగన్నాథగిరి జెడ్పీ హైస్కూల్‌లో బీమాబాయి మహిళా మండలి సభ్యులు విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. అర్జునరావు మాట్లాడుతూ సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలు, వాటి పరిష్కారానికి తీసుకోవలసిన జాగ్రత్తలను వివరించారు. మహిళా చట్టాలపై ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. కార్యక్రమంలో స్కూల్ హెచ్ఎం ఆర్.రాజశేఖర్, బీమాబాయి మహిళా మండలి సభ్యులు కె.లోవరాజు, డి.లోవ కుమారి, పలువురు స్థానిక మహిళలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అంగరలో వీధి లైట్లకు మరమ్మతులు

కపిలేశ్వరపురం: అంగర గ్రామంలో వీధిలైట్లకు మరమ్మతులు చేపట్టారు.కొంత కాలంలో గ్రామంలోని పలు వీధుల్లో లైట్లు మరమ్మతుకు గురయ్యాయి. గ్రామస్తుల సౌకర్యార్థం సర్పంచ్ వాసా కోటేశ్వరరావు చొరవతో శనివారం వీధి లైట్లకు పంచాయతీ సిబ్బంది మరమ్మతులు చేపట్టారు.

ప్రత్యామ్నాయ ఉపాధికి సెబ్ సహకారం



సమావేశంలో మాట్లాడుతున్న అడిషనల్ ఎస్పీ ఖాదర్‌బాషా

మండపేట: సారా తయారీ, అమ్మకాల నిర్మూలన లక్ష్యంగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో (సెబ్) పనిచేస్తుందని అడిషనల్ ఎస్పీ ఖాదర్‌బాషా అన్నారు. అందులో భాగంగా సారా తయారీ, అమ్మకాలు వీడిన వారికి ప్రత్యామ్నాయ ఉపాధి మార్గాలు చూపేందుకు అవసరమైన సహకారం అందిస్తుందన్నారు. సారా రహిత గ్రామమైన చిన ద్వారపూడిలో శనివారం సెబ్ ఆధ్వర్యంలో అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్పీ ఖాదర్‌బాషా మాట్లాడుతూ డీఆర్‌డీఏ ద్వారా బ్యాంకుల నుంచి స్వయం ఉపాధికి అవసరమైన రుణసాయం అందించేందుకు కృషి చేస్తామని వివరించారు. ఇన్‌చార్జి అసిస్టెంట్ ఎన్‌ఫోర్స్‌మెంట్ సూపరింటెండెంట్ ఎం. శ్రీనివాసరావు, ఆలమూరు ఎస్ఐ పి రాంబాబు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

పొలంబడి.. అనుభవాల ఒడి

- క్రమం తప్పకుండా నిర్వహణ
- అవగాహన కల్పిస్తున్నాయంటున్న రైతులు
- అన్నదాతలతో శాస్త్రవేత్తల ముచ్చట్లు



టేకి వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పిస్తున్న ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త బి.భవాని (ఫైల్)



పురుగు మందు స్ప్రే చేస్తూ సొమ్మసిల్లి పడిపోయిన రైతును కాపాడే విధానాన్ని వివరిస్తున్న అధికారులు

కపిలేశ్వరపురం: పొలంబడుల నిర్వహణ మంచి ఫలితాలను ఇస్తున్నాయి. వ్యవసాయ పద్ధతులకు శాస్త్రవేత్తల సూచనలు మార్గదర్శకంగా నిలుస్తున్నాయి. పొలంబడుల నిర్వహణ తీరుపై ఈ కథనం...

డాక్టర్ వైఎస్సార్ పొలంబడి షెడ్యూల్ ఇలా..

రామచంద్రపురం నియోజకవర్గంలోని రామచంద్రపురం రూరల్, కె.గంగవరం, కాజులూరు, మండపేట నియోజకవర్గంలోని మండపేట రూరల్, కపిలేశ్వరపురం, రాయవరం మండలాల్లో వైఎస్సార్ పొలం బడి కార్యక్రమాలు విజయవంతంగా సాగుతున్నాయి. ఆయా మండలాల వ్యవసాయాధికారుల పర్యవేక్షణలో ఆర్బీకే వ్యవసాయ సహాయకుల ఆధ్వర్యంలో వారంలో ఒక రోజు రైతుల వద్దకు వెళ్లి వారికి అవగాహన కల్పిస్తున్నారు. శాస్త్రవేత్తలు శాస్త్రీయ అంశాలను బోధిస్తున్నారు.

ఇదీ పొలంబడి లక్ష్యం..

రైతుకు అనుభవ పూర్వక విజ్ఞానానికి తోడు ఆధునిక విజ్ఞానాన్ని సైతం అందించాలన్న లక్ష్యంతో డాక్టర్ వైఎస్సార్ పొలంబడి శిక్షణ తరగతులను ప్రభుత్వం నిర్వహిస్తోంది. నూతన ఎరువులు, పురుగు మందులు, భూసారంలో మార్పులు, పంటల సాగు, మార్కెట్ తదితర అంశాలపై అవగాహన కల్పిస్తున్నారు. పొలంబడికి ఎంపికైన రైతులకు 14 వారాల పాటు శిక్షణ ఇస్తారు. గ్రామాన్ని యూనిట్‌గా 30 మంది రైతులను ఎంపిక చేస్తారు.

నిర్దేశిత భూమిలో ప్రయోగాత్మకంగానూ, పరిశీలనాత్మకంగానూ సాగుపై అవగాహన కల్పిస్తారు. రెండు ఎకరాల భూమిలో ఒక ఎకరాను సాధారణ పద్ధతిలోనూ, 50 సెంట్లలో రైతు పద్ధతి, మరో 50 సెంట్లలో శాస్త్రీయ పద్ధతిలో సాగు చేసి ఫలితాలను విశ్లేషిస్తారు.ఈ క్రాప్, వైఎస్సార్ పంటల బీమా తదితర రైతు పథకాలపై అవగాహన కల్పిస్తారు.

దీర్ఘకాలిక, స్వల్పకాలిక రకాల సాగుతో కలిగే ప్రయోజనాలను వివరిస్తూ క్షేత్ర స్థాయిలో సాంకేతిక పరిజ్ఞానంపై అవగాహన కల్పిస్తున్నారు. పొలం బడి నిర్వహణ తీరుపై రైతుల అనుభవ పూర్వక అభిప్రాయాలిలా...

రెండు నియోజకవర్గాల్లో వరిసాగు ఇలా...

మండలం	సాగు విస్తీర్ణం (ఎకరాల్లో)	రైతులు
రామచంద్రపురం	18,806	9.737
కె.గంగవరం	15,656	8,700
కాజులూరు	18,787	17,200
మండపేట	16,892	11,042
రాయవరం	14,646	12,002
కపిలేశ్వరపురం	15,880	7,200
మొత్తం	1,00,667	65,881



విత్తన శుద్ధి తీరును వివరించారు

విత్తన శుద్ధి చేసే విధానాన్ని ప్రయోగాత్మకంగా వివరించారు. కిలో విత్తనాలకు 8 గ్రాముల చొప్పున సూడూమోనాస్‌తో విత్తన శుద్ధి చేయించారు. మంచి అవగాహన వచ్చింది.

– కామిరెడ్డి రాముడు, రైతు, టేకి



మొలక పరీక్షలు చేయించారు

నేను వెదురుమూడిలో ఐదెకరాలు సాగు చేస్తున్నారు. విత్తన మొలక పరీక్షలు పెట్రిడిష్ పద్ధతిలోనూ, బ్లాటింగ్ పేపర్ , గుడ్డ పద్ధతిలోనూ నాతో పాటు సహ రైతులచే చేయించారు.

– గుత్తుల చంద్రరావు, వెదురుమూడి



పురుగుమందు పిచికారీ వల్ల హాని కలిగితే..

నేను టేకిలో నాలుగు ఎకరాలు వరి భూమిని సాగు చేస్తున్నారు. పురుగు మందును స్ప్రే చేస్తూ స్పృహ కోల్పోయినపుడు రైతును కాపాడుకునే పద్ధతిని వివరించారు. పురుగు మందులు, ఎరువుల ప్రభావం మానవ శరీరంపై పురుగు మందుల ప్రభావాన్ని వివరించారు.

– దామిన బుల్లిరాజు, టేకి



క్రమం తప్పకుండా పొలంబడులు

ఉన్నతాధికారుల ఆదేశాలపై క్రమం తప్పకుండా కపిలేశ్వరపురం మండలంలో బుధవారం, గురువారం టేకి, వెదురుమూడి గ్రామాల్లో పొలం బడులు నిర్వహిస్తున్నాము. రైతుల నుంచి స్పందన బావుంది.

– కేవీఎస్ రమేష్ కుమార్, ఏఓ, కపిలేశ్వరపురం

గడపగడపకూ సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



యండగండి వాసులకు సంక్షేమ పథకాలను వివరించి లబ్ధిని వివరిస్తున్న మంత్రి చెల్లుబోయిన వేణు

మంత్రి చెల్లుబోయిన వేణు

కె.గంగవరం: ప్రతి గడపకూ సంక్షేమ పథకాలు అందేలా చూడలన్నదే సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ ధ్యేయమని రాష్ట్ర బీసీ సంక్షేమ, సినిమాటోగ్రఫీ, సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన శ్రీనివాస వేణుగోపాలకృష్ణ అన్నారు. మండలంలోని యండగండిలో శనివారం గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రి చెల్లుబోయిన వేణు పాల్గొని ప్రతి ఇంటికీ వెళ్లి ఆ కుటుంబానికి ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను గురించి వివరించి పత్రాలను పంపిణీ చేశారు తొలుత వలంటీర్లు, సచివాలయ సిబ్బందితో సమావేశం నిర్వహించారు. ఆయన వారితో మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన గడపగడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని అందరూ పాల్గొని విజయవంతం చేయాలన్నారు. ప్రతి గడపకూ వెళ్లి సంక్షేమ పథకాలు వివరించి వారి సమస్యలు తెలుసుకుని నమోదు చేసుకోవాలన్నారు. నమోదు చేసుకున్న సమస్యలను అధికారుల దృష్టికి తీసుకువెళ్లి అందరూ భాగస్వాములై పరిష్కరించాలన్నారు. ప్రభుత్వం ప్రతి ఇంటికీ సంక్షేమం అందించాలనే ఉద్దేశంతో నవరత్నాలు ప్రవేశపెట్టిందని దానిలో భాగంగానే అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందేలా మధ్యవర్తిత్వం లేకుండా అందిస్తుందన్నారు. గత ప్రభుత్వాల హయాంలో ఏ పథకం అందాలన్నా, సమస్య పరిష్కారం కావాలన్నా అధికారులు, ప్రజాప్రతినిధులు, జన్మభూమి కమిటీల చుట్టూ ప్రదక్షిణలు చేయాల్సి వచ్చేదన్నారు. కానీ సీఎం జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో ఎవరి వద్దకు వెళ్లకుండా ఎవరి రికమండేషన్ లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పథకాలు అందుతున్నాయన్నారు. సమస్యలు ఉంటే ఆయా గ్రామ సచివాలయాల్లోని సిబ్బందికి చెప్పినా, ఆ కుటుంబ పరిధిలోని వలంటీర్ దృష్టికి తీసుకువెళ్లినా సమస్య పరిష్కారం అవుతుందన్నారు. ప్రతి పేదవాడి కుటుంబంలో వెలుగులు నింపాలనే ఉద్దేశంతో సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగిస్తున్నారని రానున్న కాలంలో ప్రతి ఒక్కరూ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని కోరారు. ఎంపీపీ పంపన నాగమణి, మార్కెట్ కమిటీ చైర్మన్ పందు గోవిందరాజు, డీసీఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాస్, జిల్లా వ్యవసాయ సలహా కమిటీ సభ్యులు బత్తుల అప్పారావు, సర్పంచ్ చోడే గోవిందరాజు(దత్తుడు), నాయకులు సాదే నారాయణరావు, నాయకులు ఓబులనేని రాజ్‌కుమార్, మండల సచివాలయాల కన్వీనర్ తోకల శ్రీను, ఎంపీటీసీ పల్లి దుర్గాప్రసాద్ తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

నిత్యాన్నదానానికి రూ.22 వేల విరాళం

మామిడికుదురు: అప్పనపల్లి బాలబాలాజీ సన్నిధిలో అమలు చేస్తున్న నిత్యాన్నదాన ట్రస్టుకు రాజోలు మండల పొన్నమండకు చెందిన దడాల గంగారావు, పార్వతమ్మ జ్ఞాపకార్థం వారి కుటుంబ సభ్యులు దడాల వెంకటేశ్వర్లు, వరలక్ష్మి దంపతులు శనివారం రూ.22 వేల విరాళం అందించారు. ఏటా మహాలయ అమావాస్య రోజు వారి పేరిట అన్నదానం నిర్వహించేందుకు ఈ విరాళం అందించారని ఆలయ ఈఓ జి.శ్రీదేవి, ట్రస్టు బోర్డు చైర్మన్ చిట్టూరి రామకృష్ణ తెలిపారు.



దాతకు స్వామివారి చిత్రపటం అందజేస్తున్న ట్రస్టు బోర్డు సభ్యులు

మాటల ప్రభుత్వం కాదు.. చేతల ప్రభుత్వమిది

- ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు
- అర్తమూరులో గడప గడపకూ..



స్థానికులతో మాట్లాడుతున్న ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు

మండపేట: మది మాటల ప్రభుత్వం కాదని, చేతల ప్రభుత్వమని ఎమ్మెల్సీ తోట త్రిమూర్తులు అన్నారు. ఎన్నికల్లో ప్రజలకిచ్చిన వాగ్దానాలను ఏడాదిలోనే అమలు చేసిన ఘనత సీఎం జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని పేర్కొన్నారు. గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం ఆయన మండలంలోని అర్తమూరులో పర్యటించారు. సర్పంచ్ గొలుగూరి అన్నపూర్ణ, మండల మాజీ ఉపాధ్యక్షుడు విజయభాస్కరరెడ్డి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరిగింది. ఏఎంసీ చైర్మన్ సిరిపురపు శ్రీనివాసరావు, మున్సిపల్ చైర్ పర్సన్ పతివాడ దుర్గారాణి తదితరులతో అర్తమూరు గ్రామంలోని పంపన వారి వీధి, నాగిరెడ్డి వీధి, కొత్తకాలువ గట్టు తదితర ప్రాంతాల్లో తోట త్రిమూర్తులు ఇంటింటికీ వెళ్లి స్థానికులతో మాట్లాడారు. వారి యోగక్షేమాలు తెలుసుకుని ప్రభుత్వ పథకాలు అందుతుంది లేనిదీ అడిగి తెలుసుకున్నారు. గత నాలుగున్నరేళ్లుగా ప్రభుత్వం ద్వారా ఆయా కుటుంబాలకు చేకూరిన లబ్ధిని వివరించారు. స్థానికులు తన దృష్టికి తెచ్చిన సమస్యలపై ఈఓ అనిల్‌కుమార్, ఇతర అధికారులతో మాట్లాడి పరిష్కారానికి ఆదేశించారు. సొసైటీ చైర్మన్ కొవ్వూరి నాగిరెడ్డి, వైఎస్సార్ సీపీ నాయకులు గొలుగూరి సందీప్‌రెడ్డి, చిర్ల జయరామ్‌రెడ్డి, గుమ్మడి అనిల్‌కుమార్, నల్లమిల్లి రామచంద్రారెడ్డి, తేతలి భూపతిరెడ్డి, వెలగల శివారెడ్డి, ఉద్దగిరి ఆంజనేయులు, చింతా వెంకటరెడ్డి, మండ వెంకటరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

కొనసాగిన పాదయాత్ర



కాలేరులో పాదయాత్రికులకు స్వాగతం పలుకుతున్న స్థానిక నాయకులు

కపిలేశ్వరపురం: ఎస్సీ వర్గీకరణే లక్ష్యంగా ఎమ్మార్పీఎస్ చేపట్టిన ఉద్యమ కార్యాచరణలో భాగంగా హైదరాబాద్‌లో నవంబర్ 7న తలపెట్టిన మాదిగల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని కోరుతూ కపిలేశ్వరపురం మండలంలో సంఘం నేతలు చేపట్టిన పాదయాత్ర శనివారం రెండో రోజు కొనసాగింది. కాలేరు నుంచి ప్రారంభమై టేకి, మాచర, కపిలేశ్వరపురం మీదుగా తాతపూడి చేరుకుంది. ఎమ్మార్పీఎస్ నాయకులు ధూళి జయరాజు, వల్లూరి సత్తిబాబు, నాగేశ్వరరావు, టి.వీర్రాజు, పి.సుందర్రావు మాట్లాడుతూ పాదయాత్రకు విశేష స్పందన లభిస్తుందన్నారు.

శెట్టిబలిజలంతా వైఎస్సార్ సీపీ వెన్నంటే ఉంటాం



మంత్రి వేణు సమక్షంలో మిథున్‌రెడ్డితో కరచాలనం చేస్తున్న నరాల ఏడుకొండలు

రామచంద్రపురం రూరల్: శెట్టిబలిజలకు రాజకీయంగా ప్రాధాన్యం ఇస్తున్న సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్ సీపీ వెన్నంటే ఉంటామని రామచంద్రపురం నియోజకవర్గ శెట్టిబలిజ సంఘం అధ్యక్షుడు నరాల ఏడుకొండలు అన్నారు. రాజమహేంద్రవరంలో శనివారం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ కోనసీమ జిల్లా శెట్టిబలిజ ప్రజాప్రతినిధులు, నాయకులతో వైఎస్సార్ సీపీ ప్రాంతీయ సమన్వయకర్త మిథున్‌రెడ్డి నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొన్నారు. ఆయన మాట్లాడుతూ గతంలో కాంగ్రెస్ పార్టీ నేతృత్వంలో దివంగత సీఎం వైఎస్సార్ శెట్టిబలిజలకు ప్రాధాన్యం ఇచ్చి మంత్రి పదవులు ఇచ్చారన్నారు. ప్రస్తుతం సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి అయితే మంత్రివర్గంలో స్థానంతో పాటు నామినేటెడ్ పదవుల్లోనూ శెట్టిబలిజలకు అత్యంత ప్రాధాన్యం ఇస్తూ గౌరవిస్తున్నారని పేర్కొన్నారు.

బుద్ధుడు బోధించిన పంచశీలను పాటిద్దాం




ధమ్మ దీక్షా ఉత్సవంలో మాట్లాడుతున్న పూజ్యభంతే నాగభూషణ్ కొండయ్య

మామిడికుదురు: తథాగత భగవాన్ బుద్ధుడు బోధించిన పంచశీలను పాటించడం ద్వారా మంచి భారతీయులుగా జీవిద్దామంటూ పూజ్యభంతే నాగభూషణ్ కొండయ్య ఉద్బోధించారు. ఆదుర్రులో శనివారం 67వ ధమ్మ దీక్ష ఉత్సవాలను ఘనంగా నిర్వహించారు. డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ బౌద్ధ ధమ్మాన్ని స్వీకరించి 67 ఏళ్ల పూర్తయిన సందర్భంగా ఈ ఉత్సవాలు నిర్వహించారు. దీనిలో భాగంగా ఆదుర్రు సెంటర్‌లో ఉత్సవ కమిటీ అధ్యక్షుడు మెండి ప్రతాప్‌కుమార్ పంచశీల పతాకాన్ని ఆవిష్కరించారు. సమతా సైనిక్‌దళ్ గౌరవ వందనం స్వీకరించిన అనంతరం అక్కడి నుంచి పురాతన ఆది బౌద్ధ స్థూపం వరకు ఊరేగింపు జరిగింది. బుద్ధ విహార్ ప్రాంగణంలో పూజ్యభంతే పతాకాన్ని ఆవిష్కరించారు. దివ్య బౌద్ధ స్థూపం చుట్టూ ప్రదక్షిణ చేశారు. కార్యక్రమంలో బుద్ధ విహార్ కార్యదర్శి ఎస్ఎస్ఆర్ భూపతి, సర్పంచ్ బళ్ల శ్రీనివాసరావు, డాక్టర్ చల్లపల్లి స్వరూపరాణి, పీఎస్ఎస్ మూర్తి, వెంకటరావు, మోహన్, శేఖర్ పాల్గొన్నారు.

నల్లతాచు హల్‌చల్

అంబాజీపేట: గత ఐదు రోజులుగా ఓ ఇంటి ప్రాంగణంలో నల్ల తాచుపాము హల్‌చేస్తూ భయభ్రాంతులకు గురిచేసింది. అంబాజీపేట శివారు స్టీల ఆస్పత్రిలో సమీపాన దొమ్మేటివారి పాలెంలో దొమ్మేటి బాలసందీప్ (బాలు) ఇంటి వద్ద నల్లతాచుపాము గత ఐదు రోజుల నుంచి తిరుగుతుంది. ఆ తాచుపామును పట్టించేందుకు స్నేక్ క్యాచర్ గణేష్‌వర్మకు సమాచారం అందించారు. బాలు ఇంటి గుమ్మంలో ఉన్న తాచుపామును పట్టుకుని బంధించడంతో స్థానికులు ఊపిరి పీల్చుకున్నారు. నల్లతాచును జనసంచారం లేని ప్రాంతంలో వదిలిపెడతానని వర్మ తెలిపారు.

ప్రమోదం కారాదు ప్రమాదం



సిలిండర్‌కు రెగ్యులేటర్ బిగించడంలో సూచనలు

- వంటగ్యాస్‌తో అప్రమత్తత
- జాగ్రత్తలే శ్రీరామరక్ష

రామచంద్రపురం రూరల్: ఒకప్పుడు వంట గ్యాస్ పరిచయమైన కొత్తల్లో డీలర్‌లు ఇంటింటికీ తిరిగి గ్యాస్ కనెక్షన్ తీసుకోమని బతిమలాడితే వద్దని చెప్పేవారట. ఎందుకంటే వంట గ్యాస్ చాలా ప్రమాదకరమని సిలిండర్ పేలిపోతుందని నమ్మేవారు. ఇప్పుడా పరిస్థితి లేదు. వంట గ్యాస్ కనెక్షన్ లేని ఇళ్లు ఇప్పుడు అరుదుగా కనిపిస్తాయి. అయితే వంట గ్యాస్ వినియోగంతో ఎంత ప్రమోదం ఉందో అంతే స్థాయిలో ప్రమాదం పొంచి ఉందని గమనించాలి. జరగరానిది జరిగితే ఆస్తి నష్టంతో పాటు ప్రాణనష్టం సంభవించిన అనేక సంఘటనలు మనకు తెలుసు. కనుక గ్యాస్ సిలిండర్ వినియోగంలో జాగ్రత్తలు, ప్రమాదాలు జరగకుండా ఏ విధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనేవి తెలుసుకుందాం.

కొత్తగా తానంతట తాను మూసుకునే వాల్వ్‌తో ఉన్న గ్యాస్ సిలిండర్ మార్చడం కోసం ఉపయోగించవలసిన పద్ధతి

సిలిండర్ తొలగించడం:

1. వంటింట్లో ఏ విధమైన మంటలూ లేకుండా చూసుకోవాలి.
2. బర్నరు తాలూకు స్విచ్‌లన్నీ ఆఫ్ వేయాలి.
3. రెగ్యులేటర్ నాబ్‌ను కుడిచేతి వైపుకు తిప్పి కట్టివేయాలి (రెగ్యులేటర్‌పైన ఊఊ అనే అక్షరాలు రాయబడి ఉంటాయి.) వీటిని మొదటి రెండు బొమ్మలలో చూపించినట్లు నాబ్‌ను కట్టివేయాలి.
4. రెగ్యులేటర్‌ను గట్టిగా పట్టుకుని దాని కింద ఉన్న నల్లని ప్లాస్టిక్ చక్రాన్ని వత్తిపెట్టి రెగ్యులేటర్‌ను నెమ్మదిగా పైకి తీయవలెను. ఇప్పుడు 3వ బొమ్మలో చూపినట్లు రెగ్యులేటర్‌ను వాల్స్ నుంచి విడివడుతుంది.
5. వాల్వ్‌పైన సేఫ్టీ వాల్వ్ పెట్టాలి. టక్కుమని శబ్దం వచ్చేటట్లు సేఫ్టీ మూతను కింద వైపునకు నొక్కండి (4వ బొమ్మలో చూపిన విధంగా). ఇప్పుడు మీరు క్షేమంగా సిలిండర్‌ను తొలగించవచ్చు.

సిలిండరును అనుసంధానం చేయుట

1. సేఫ్టీ క్యాప్‌ను తొలగించి (5 వ బొమ్మలో చూపిన విధంగా) గ్యాస్ సిలిండర్ పైన ఉన్న తెల్లని ప్లాస్టిక్ కవరును తొలగించడం కోసం దానిలో ఉన్న తాడును గట్టిగా లాగి క్యాప్‌ను పైకి తీయాలి (6 వ బొమ్మలో చూపిన విధంగా).
2. రెగ్యులేటర్‌ను సిలిండర్‌కు తగిలించే ముందు స్విచ్‌పై ఊఊ ఉన్నదో లేదో చూసుకోవాలి. రెగ్యులేటర్‌ను రెండు చేతులతో గట్టిగా పట్టుకుని (7వ బొమ్మలో చూపిన విధంగా) దాని కింద ఉన్న నల్లని ప్లాస్టిక్ చక్రాన్ని పైకి నొక్కాలి. వాల్వ్‌పైన రెగ్యులేటర్‌ను అమర్చి కిందకు నెమ్మదిగా తిప్పి నొక్కాలి. మీరు పట్టి ఉంచిన నల్లని చక్రాన్ని వదిలి వేయాలి. 8వ బొమ్మలో చూపిన విధంగా రెగ్యులేటర్ దాని స్థానంలో బిగించబడింది.

బర్నర్‌ను వెలిగించేప్పుడు:

1. రెగ్యులేటర్ స్విచ్‌ను ఎడమ చేతివైపుకు త్రిప్పి గ్రా అనునది పైకి వచ్చేటట్లు చేయాలి (9వ బొమ్మలో చూపిన విదంగా).
2. గ్యాస్ స్టౌ వెలిగించేందుకు వెలిగించిన అగ్గిపుల్ల, లేదా లైటర్‌ను బర్నరుకు దగ్గరగా వచ్చేటట్లు ఉంచి, రెండో చేతితో స్టౌ దగ్గర నాబ్‌ను తెరవాలి.
3. స్టౌ ఆపేందుకు ముందు స్టౌ ఉన్న నాబ్‌ను ఆపేసి తరువాత రెగ్యులేటర్‌ను కుడివైపుకు తిప్పి ఊఊ స్థానంలో ఉండేటట్లు చూడాలి (10 వ బొమ్మలో చూపిన విధంగా).

గ్యాస్ వాసన వస్తున్నట్టయితే:

1. స్టవ్‌కు ఉన్న అన్ని నాబ్‌లు ఆపేసి ఉన్నాయా? లేదా? అనేది పరిశీలించాలి.
2. వంటింట్లో ఉన్న మంటలను అన్నింటిని ఆర్పి వేయాలి.
3. అగ్గిపుల్లను వెలిగించకూడదు.
4. రెగ్యులేటర్‌కు నాబ్‌లను ఊఊ అను స్థానంలో వచ్చేటట్లు తిప్పి ఉంచాలి.
5. ఇంట్లో అన్ని కిటికీలు, తలుపులు బార్లా తెరవాలి.
6. అప్పటికీ గ్యాస్ వాసన వస్తున్నట్లయితే గ్యాస్ డిస్ట్రిబ్యూటర్‌కి ఫోన్ చేయాలి. ఇంట్లో ఏ కరెంటు స్విచ్‌లను వేయకూడదు. రెగ్యులేటర్‌ను సిలిండర్ నుంచి విడదీసి, సేఫ్టీ క్యాప్‌ను తగిలించాలి.
7. సిలిండర్ ఇంట్లో బాగా గాలి ఆడే ప్రదేశానికి వెంటనే తరలించాలి. సిలిండర్ దగ్గరకి ఏ విధమైన నిప్పును రానీయకూడదు.
8. దీపావళి సందర్భంగా మందుగుండు సామగ్రి ముందుగా కొనుగోలు చేసి ఇళ్లకు తీసుకువస్తారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని వంట గ్యాస్ ఉన్న గదిలో నిల్వ చేయరాదు.

వంట గ్యాస్ వినియోగదారులకు మరికొన్ని జాగ్రత్తలు

1. రాత్రిపూట రెగ్యులేటర్‌ను ఊఊ చేయాలి.
2. గ్యాస్ సిలిండర్‌ను ఎప్పుడూ నిట్టనిలువుగానే ఉంచాలి. పడుకోబెట్టి వాడకూడదు.
3. గ్యాస్ స్టౌను సిలిండర్‌ను కలిపే రబ్బరు ట్యూబ్ పగుళ్లు ఏర్పడ్డాయేమో తరచుగా పరీక్షిస్తుండాలి.
4. సిలిండర్ మార్చే సమయంలో మండే స్వభావం కలిగిన కిరోసిన్, అగరబత్తి, కర్పూరం, దీపం లాంటివి దగ్గరలో లేకుండా చూసుకోవాలి.
5. గ్యాస్ సిలిండర్‌ను మార్చే సమయంలో ఎలక్ట్రికల్ స్విచ్‌లను వేయరాదు.
6. రబ్బరు ట్యూబ్‌ను రెండు సంవత్సరాలకు ఒకసారి మారుస్తుండాలి.
7. వంట గ్యాస్‌కు సంబంధించి ఎప్పుడూ సొంత మరమ్మతులకు ప్రయత్నించకూడదు. సమస్య తలెత్తినప్పుడు డీలర్‌ను సంప్రదించాలి.